18.9.1998 శుక్రవారం 12 పేజీలు సంపుటి: 70 సంచిక: 38 విడిప్రతి రూ. 2.00లు Phone 327354 Regd. No.


# జమీన్‌రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి



సూర్యఎయిర్ కూలర్‌లు
- BPL టీవీలు
- డబుల్‌కాట్, డైనింగ్ టేబుల్స్, డ్రెస్సింగ్ టేబుల్స్, చెయిర్స్
- బెడ్స్, పిల్లోస్
- ఫ్యాన్స్, మిక్సీలు, వెట్‌గ్రైండర్స్, ప్లాస్టిక్ మౌల్డెడ్ చెయిర్స్
- ఐరన్ బీరువాలు, చెయిర్స్, ఇతర అన్నిరకాల గృహోపయోగ అప్లయిన్సెస్‌కు



మిత్ర ఏజెన్సీస్

యం.జి. బ్రదర్స్ ఎదురుగా, దర్గామిట్ట, నెల్లూరు. ఫోన్: 328872


# అమెరికా నుంచి అర్థరూపాయి హామీ రాలేదు!

## చంద్రబాబు పర్యటన ప్రచారానికి రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్లు వ్యయం చేస్తున్నది!

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి అమెరికా పర్యటన రాష్ట్ర ఖజానాపై రెండు కోట్ల రూపాయల భారం పెంచడం మినహా మరేమీ సాధించ గల్గే సూచనలు కన్పించడం లేదు. సంపన్నులైన ఎన్ఆర్ఐలతో, పారిశ్రామిక వేత్తలతో చంద్రబాబు వ్యక్తిగత పరిచయాలు, స్నేహితాలు పెంచుకోవడానికి మాత్రమే ఈ పర్యటన వుపకరించబోతున్నది.

రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అమెరికాలోని ఆంధ్రులను ఆహ్వానించడానికి ముఖ్యమంత్రి ఈ పర్యటన తలపెట్టారు. సంకల్పం మంచిదే. గత పది పదిహేనేళ్లుగా వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ సంకల్పంతో ఎన్నోసార్లు అమెరికాకు వెళ్లి వచ్చారు. అయితే ఈ విషయంలో వారెవరూ చేయనంత ఆగం చంద్రబాబు చేస్తుండడం హాస్యం. తనతో పాటుగా అరడజను మంది దినపత్రికా విలేఖర్లను, తన పిఆర్ఓను అమెరికా తీసుకెళ్లారు ముఖ్యమంత్రి. వారు ఎప్పటికప్పుడు అక్కడ నుంచి వార్తలు, ఫోటోలు పంపడానికి అత్యంత ఖరీదైన ఎలక్ట్రానిక్, శాటిలైట్ సమాచార సౌకర్యాలను యుఎస్ రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుతో సమకూరుస్తున్నారు. ఇదికాక - ముఖ్యమంత్రి పర్యటన విశేషాలకు విస్తృత ప్రచారం కల్పించే కాంట్రాక్టును ఒక ప్రైవేటు పబ్లిసిటీ సంస్థకు అప్పచెప్పారు. అందుకు 49 లక్షల రూపాయలు చెల్లించింది రాష్ట్ర ప్రభుత్వం. చంద్రబాబు పర్యటన లక్ష్యం అమెరికాలోని ఆంధ్రులను మెప్పించడమైనప్పుడు - ఆంధ్రలో పత్రికల్లో ప్రచారం కోసం ఇన్నేసి లక్షలు దుబారా చేయడం దేనికి? ఆయన తోటి వెళ్లిన విలేఖరులు వాస్తవాలను మరుగుపరచి, అభూత కల్పనలతో అమెరికాలో చంద్రబాబును ఇంద్రుడివలె, దేవేంద్రుడివలె స్వాగతిస్తున్నారని, అభినందిస్తున్నారని కట్టు కథలు వ్రాసి, ప్రజలను మభ్య పెడుతున్నారు. చంద్రబాబును ఎవరెవరు ఎంతెంత ఘనంగా పొగిడినా - అందువల్ల రాష్ట్రానికి, ప్రజలకు జరిగే మేలేమి వుంది? నిజానికి చంద్రబాబు పర్యటన పట్ల అమెరికన్ పారిశ్రామిక, వ్యాపార వర్గాలలో ఎదురైన స్పందన దాదాపు శూన్యమనే చెప్పాలి! ఆయనతోటి వెళ్లిన పిఆర్ఓలు ఎంత ప్రయత్నించినప్పటికి అమెరికాలో ప్రచురితమయ్యే పత్రికలేవీ ఈ పర్యటనను పట్టించు కోలేదు. న్యూయార్క్ టైమ్స్, వాషింగ్టన్ పోస్ట్, యుస్ టుడే, వాల్‌స్ట్రీట్ జర్నల్ వంటి ప్రధాన పత్రికలన్నీ చంద్రబాబు సభలు, సమావేశాల వార్తలే ప్రచురించలేదు.




బోస్టన్ నగరంలో ఆంధ్ర పెట్టుబడిదారులతో జరిపిన సమావేశమూ ఫెయిలైంది. దీనికి కేవలం పదిహేను మంది డాక్టర్లు మాత్రమే హాజరైనారు. బోస్టన్ నగరంలో భారతీయుల సంఖ్య రెండువేలకు పైనే వుంటుంది.

తానా, ఆటా సంఘాలు రెండూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటుండడం వల్ల అన్నీ నగరాల ఎయిర్ పోర్టు స్వాగతాలలోను, భారతీయ కుటుంబాల వారు ఇచ్చే విందులలోను ఆంధ్రుల సంఖ్య అధికంగా కన్పడుతూంది. పెట్టుబడులు కోరే సమావేశాలకు మాత్రం కుర్చీలు ఖాళీగా వుండి పోతున్నాయి. ఈ పర్యటన ద్వారా ఒక్క అమెరికన్ ఎన్ఆర్ఐ నుంచి; ఒక్క రూపాయి విలువైన పారిశ్రామిక పెట్టుబడికి హామీ పొందలేక పోయాడు చంద్రబాబు. అణుబాంబు ఫలితంగా భారతదేశంపై అమెరికా ప్రభుత్వం విధించిన ఆంక్షలు; జపాన్‌తో సహా ఆసియా దేశాలు ఆర్థిక సంక్షోభంలో కూరుక పోతుండడం; భారతీయ రూపాయి విలువ పతనం; కేంద్రంలో రాజకీయ అస్థిరత, షేర్

- అమెరికా ఆంధ్రులు చంద్రబాబును పొగడడం తప్ప పరిశ్రమల విషయం మాట్లాడనే లేదు!
- అమెరికన్ పత్రికల్లో ఈ పర్యటన వార్తలు ప్రచురించలేదు!
- కాని ఆయన వెంట వెళ్లిన విలేఖరులు మాత్రం అభూత కల్పనలు వ్రాస్తున్నారు!

మార్కెట్‌లో ఒడిదుడుకులు; భారతీయ బ్యాంకులు పారిశ్రామిక రుణాల మంజూరుకు అంతగా ఆసక్తి చూపకపోవడం వంటి కారణాలన్నింటి వల్లా ఎన్ఆర్ఐలు

తరువాయి 7వ పేజీలో

# ఈ ఎమ్మెల్యేలకు వీధుల్లో తిరగను సిగ్గేయడం లేదా?

**జిల్లాలో తెలుగుదేశం ఎమ్మెల్యేల దోపిడీని నివారించడానికి కలెక్టరాది అధికారులు హైరానా పడ్తున్నారు; ఆ అవినీతి కథలు పత్రికల్లో సీరియల్స్‌గా వస్తున్నా ఎమ్మెల్యేలకు మాత్రం చీమ కుట్టినట్లు వుండడం లేదు!**

కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి మాదు పగలకొట్టాడు - ఇరిగేషన్ ఎస్ఇ రామ్మోహనరావు. ముదివర్తి డ్రైయిన్ రిపేరు విషయంలో కోటారెడ్డి అనే స్థానిక ఇంజనీరు తప్పుడు అంచనాలు తయారు చేయడం పట్ల ఎస్ఇ మండి పడ్డాడని; ఎమ్మెల్యే వత్తిడి వల్ల తాను అట్లా చేయక తప్పలేదని ఆ ఇంజనీరు చెప్పాడని దిన పత్రికలు పెద్ద పెద్ద అక్షరాలతో వ్రాశాయి. ఎమ్మెల్యే దొరవారి అవినీతిని అధికార్లు స్పష్టంగా రుజువు చేసిండి సంఘటన. మనుబోలు మండలం కొలనుకుదురులో ప్రభుత్వ భూమిని రొయ్యల వ్యాపారులకు విక్రయించి భ్రష్టు పట్టాడు రాపూరు ఎమ్మెల్యే ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి.

ఏడాదిన్నరలో ఎన్నికలు పెట్టుకొని ,ఈ ఎమ్మెల్యేలు ఇంత నీచంగా, హీనంగా, అన్యాయంగా ప్రజాధనం దోచుకోవడానికి వీరికెట్లా మనసు వప్పుతున్నది? ప్రజా జీవితంలో వుంటూ అంత పబ్లిక్‌గా తప్పులు ఎట్లా చేస్తారు?చేయగల్గు తున్నారు? ఈ ఇద్దరు ఎమ్మెల్యేలే కాదు - జిల్లాలోని ప్రతి తెలుగుదేశం ఎమ్మెల్యే ప్రవర్తన తీరూ అట్లే వుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మభూమి కార్యక్రమం ప్రారంభించడం వీరి అక్రమార్జన కోసమేనా అన్పిస్తూంది. జిల్లా కలెక్టర్ శ్రీమతి శ్రీలక్ష్మి రాజకీయ వత్తిడులకు లొంగకుండా, కఠినంగా వ్యవహరిస్తూ, ఎమ్మెల్యేలు వేయించిన అంచనాలకు కోత పెడుతున్నది కాబట్టి సరిపోయింది కాని లేకుంటే ఈపాటికి వారు తలా నాలుగైదు కోట్ల పాపపు సొమ్ము మూటలు కట్టుకొని వుండేవారు. కోవూరు నియోజక వర్గంలో ఒక డ్రెయిన్ మరమ్మత్తుకు ఎమ్మెల్యే గారు అక్షరాలా అరవై లక్షల రూపాయలకు అంచనాలు సిద్ధం చేయించారట. అది మంజూరై పనికూడా మొదలు పెట్టేశారు. కలెక్టర్‌కు సందేహం కల్గి ఆ అంచనాను ఇంజనీర్ల చేత పరిశీలింపజేస్తే దగా బయట పడింది. దాన్ని 30లక్షలకు తగ్గిస్తూ వుత్తర్వులు చేశారామె. అంటే సగానికి సగం అధిక మన్నమాట. ఆత్మకూరు ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు గారి నిర్వాకమూ

తరువాయి 7వ పేజీలో

# ఆంధ్ర రైతు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాడు!

పసుపు దారు తప్ప, పరతి
బంగారమెల్ల కుదువ బెట్టి
అప్పు కొరకు రైతు;
పంట పురుగుమేసె,
పనిడి బ్యాంకులు దోచె,
అప్పు బాధ ఆత్మహత్య తీర్చె

**బ్యాంకులు పంట రుణాలివ్వనందువల్ల రైతులు వడ్డీ వ్యాపారుల కబంధ హస్తాల్లో చిక్కి విలవిల లాడుతున్నారు; బ్యాంకులపై వత్తిడి తేవడంలో ప్రభుత్వం విఫలమౌతూంది!**

'రుణ' చట్రంలో రైతు బందీ అయ్యాడు. చేసిన అప్పు తీర్చలేక రైతన్న తన బ్రతుకును ఉరికొయ్యలకు పణంగా పెడ్తున్నాడు. 'రైతే రాజు, రైతే లోకానికి ఆధారం' అని మనం ఎంత గొప్పగా చెప్పుకున్నా ఆచరణలో మాత్రం రైతు ప్రభుత్వాల నిర్లక్ష్యానికి గురవుతున్నాడు. ఒక ఏడాది పంట చేతికి రాకపోయినా మరో ఏడాదైనా నేల తల్లి కనికరించక పోతుందా అనే ఆశతో భూమిని గుడ్డిగా నమ్ముకొంటున్న రైతు చివరకు ఆ మట్టిలోనే కలిసి పోతున్నాడు. రైతు చేసిన అప్పు మాత్రం తరతరాలకు వారసత్వంగా ఇంతై.. ఇంతింతై.. వటుడింతైనట్లుగా పెరుగుతోంది. రైతు కోసం అది చేస్తున్నాం.. ఇది చేస్తున్నాం... అంటూ గొంతెత్తి అరచే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాస్తవానికి రైతుల్ని దగా చేస్తున్నాయి. కోట్లాది రూపాయలు రుణంగా తీసుకొని పెట్టిన పరిశ్రమ ఖాయిలా పడితే ప్రభుత్వాలు ఆ పారిశ్రామిక వేత్తకు రాయితీలు ఇచ్చి ఆదుకుంటున్నాయి. కాని అదే రైతన్నలు అప్పు తీర్చలేక మూలపడితే మాత్రం బ్యాంకు అధికార్లు రైతు ఇంటిని, వంటిని వేలం వేస్తున్నారు. రైతులు అప్పుల వలయంలో ఎలా చిక్కి శల్యం కావడానికి కారకులెవరు?

మన రాష్ట్రంలో రైతు రుణ అవసరాలను తీర్చడానికి వివిధ రకాల సంస్థలున్నాయి. బ్యాంకులు జాతీయం కాకమునుపు వ్యవసాయ రంగానికి చాలా తక్కువ మొత్తంలో రుణాలు కేటాయించే వారు జాతీయం అయ్యాక ఇందిరమ్మ పట్టుబట్టి, బ్యాంకులను ఒప్పించి వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేయించినా అది మూన్నాళ్ల ముచ్చటగానే మిగిలింది. ప్రస్తుత బ్యాంకింగ్ రుణ విధానం సన్న, చిన్నకారు రైతులకు ఏ మాత్రం ప్రయోజనం కలిగించటం లేదు. గ్రామాల్లోని పెద్ద పెద్ద భూస్వాములు ట్రాక్టర్లు, పంపుసెట్లు బ్యాంకు రుణాల ద్వారా కొనుగోలు చేస్తున్నారు. సన్న, చిన్న కారు రైతుల వద్ద ఆస్తులు లేక పోవటంతో బ్యాంకులకు హామీ పెట్టలేక రుణాలు పొందలేక పోతున్నారు. బ్యాంకులో అప్పులు తీసుకోవాలంటే సవాలక్ష యక్ష ప్రశ్నలు, ప్రొసీజర్లు, అవన్నీ పూర్తి చేసేసరికి పుణ్యకాలం కాస్తా గడిచి పోతుంది. రైతులకు విత్తనాలు, ఎరువులు అవసరమైన సమయానికి రైతు చేతికి పరపతి దక్కడం లేదు. రైతులకు వ్యవసాయ రుణాల్ని ఇవ్వాల్సిన సహకార పరపతి సంఘాలు అవినీతితో దివాలాతీసి చతికిల బడ్డాయి. బ్యాంకులకు సి.ఆర్.ఆర్, ఎస్.ఎల్.ఆర్ నిష్పత్తులు 63శాతంగా ఉన్న రోజుల్లో వాణిజ్య బ్యాంకులు తమ రుణ వితరణలో కనీసం 18 శాతాన్ని వ్యవసాయ రంగానికి కేటాయించాలన్న నిబంధన ఉండేది. ఈ నిష్పత్తులు నేడు 36 శాతానికి తగ్గి బ్యాంకుల వద్ద నిధుల లభ్యత పెరిగినా వ్యవసాయానికి మాత్రం కేవలం18శాతం లక్ష్యాన్ని



బడి గురువారెడ్డి ఎసి మెమోరియల్ మెడికల్ హాల్ ప్రారంభోత్సవం సందర్భంగా మునిసిపల్ ఛేర్మన్ ఆనం వివేకానంద రెడ్డిని సన్మానిస్తున్న డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, ప్రక్కన డాక్టర్ అశోక్, శ్రీధర్ రెడ్డి.

కొరవ 7వ పేజీలో




# శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం

దుర్గామిట్ట, నెల్లూరు - 4, ఫోన్: 322016

## శరన్నవరాత్రోత్సవ ఆహ్వానము

**తేది 21.9.98 నుండి 1.10.98 వరకు**

**ఉత్సవ కార్యక్రమములు**

| తేది | వారము | అలంకారము |
|---|---|---|
| 21.9.98 | సోమవారము | కలశ స్థాపన (ఉదయం గం. 10.23 నుండి 10.27 ని.లకు<br>చండీ అలంకారము |
| 22.9.98 | మంగళవారము | భవాని అలంకారము |
| 23.9.98 | బుధవారము | గాయత్రి అలంకారము |
| 24.9.98 | గురువారము | అన్నపూర్ణ అలంకారము |
| 25.9.98 | శుక్రవారము | మహాలక్ష్మి అలంకారము |
| 26.9.98 | శనివారము | గజలక్ష్మి అలంకారము |
| 27.9.98 | ఆదివారము | కాళికా అలంకారము |
| 28.9.98 | సోమవారము | సరస్వతి అలంకారము |
| 29.9.98 | మంగళవారము | దుర్గా అలంకారము (ఉదయం గం.9.00 నుండి 10.30 లోగా పూర్ణాహుతి)<br>రాత్రికి సువాసిని పూజ |
| 30.9.98 | బుధవారము | మహిషాసుర మర్దని అలంకారము |
| 1.10.98 | గురువారము | శ్రీ రాజరాజేశ్వరి అలంకారము<br>శమీపూజ ... పారువేట ... నగరోత్సవము |

గమనిక: దేవస్థానము వారిచే నగరోత్సవము నందు తెనాలి వారిచే ప్రత్యేక బ్యాండు కచ్చేరి.

విజ్ఞప్తి:

1. దేవాలయమునకు విచ్చేయు భక్తులు క్రమశిక్షణతో నడచుకొన వలయును.
2. కానుకలు చెల్లించువారు ఆఫీసు నందు చెల్లించి అన్న రశీదు పొందవలయును.
3. దేవస్థానాభివృద్ధికి విరివిగా విరాళములు యివ్వ ప్రార్థన.
4. శ్రీ అమ్మవారికి మొక్కుబడులుగా వచ్చిన చీరలు, రవికలు 21.9.98 నుండి 1.10.98 వరకు బహిరంగ వేలములో విక్రయించబడును.

**రత్నం సుందరరాజు**, ఎం.కాం.,
వ్యవస్థాపక ధర్మకర్త

**సి.హెచ్. పాండురంగారావు**
సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి

ప్రతినిత్యము ఉదయం 7 గం.లకు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకము జరుపబడును.


Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Offset Printing at Aruna Graphics, Nellore